## సాగర్ బోర్ వెల్స్

సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.

సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్

గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి

బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ

ఫోన్ :7981075683, 9652246869



# రాజధాని వార్తలు

## RAJADHANI VARTALU

We Urge Immediate Ceasefire in Gaza - Hussain Khan Rajadhani Vartalu


అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 179, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక(Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 గురువారం,14-12-2023

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

## సాగర్ బోర్ వెల్స్

సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.

సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్

గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి

బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ

ఫోన్ :7981075683, 9652246869



# రాజధాని వార్తలు

## RAJADHANI VARTALU


We Urge Immediate Ceasefire in Gaza - Hussain Khan Rajadhani Vartalu


అమరావతి, సంపుట(Vol): 5 సంచిక (Issue): 179, పేజీలు (Pages):4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక(Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 గురువారం,14-12-2023

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015


# సరికొత్త వ్యూహాలతో 3 రాష్ట్రాల్లో బీజేపీ విజయ దుంధుబి





**రాజధాని వార్తలు, డెస్క్:** మూడు రాష్ట్రాల్లో ఘన విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ(బీజేపీ) ముఖ్యమంత్రుల ఎంపికలో ఊహకందని నిర్ణయాలు తీసుకుంటూ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించడమే లక్ష్యంగా సామాజిక సమీకరణాలతో ఎత్తులు వేస్తోంది. మూడు రాష్ట్రాల్లో పార్టీకి ఘన విజయాన్ని అందించడంలో కీలక పాత్ర పోషించిన వర్గాలకు పెద్దపీట వేస్తూ ముందుకు వెళుతోంది.

ముఖ్యమంత్రుల ఎంపికలో ఊహకందని నిర్ణయాలు తీసుకుంటూ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించడమే లక్ష్యంగా సామాజిక సమీకరణాలతో ఎత్తులు వేస్తోంది. సామాజిక సమతూకం పాటిస్తూ సుదీర్ఘ పాలనానుభవం కలిగిన నేతలను సైతం పక్కనపెట్టేస్తోంది. అందులో భాగంగానే ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఎంపిక. గిరిజన-ఆదివాసీల రాష్ట్రంగా పేరొందిన ఛత్తీస్‌గఢ్‌లో ఆ వర్గానికి చెందిన విష్ణుదేవ్ సాయిని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టడం ద్వారా ఆ రాష్ట్రానికి మొట్టమొదటి గిరిజన సీఎంను అందించిన ఘనత తన ఖాతాలో వేసుకుంది. వరుసగా 3 పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన రమణ్ సింగ్‌తోనే కొత్త ముఖ్యమంత్రిగా విష్ణుదేవ్ పేరును ప్రతిపాదించేలా చేసింది. మధ్యప్రదేశ్‌లోనూ అందరి అంచనాలను తలకిందులు చేస్తూ.. మోహన్ యాదవ్‌ను ముఖ్యమంత్రిగా ప్రకటించి ఆశ్చర్యపరిచింది. ఇక్కడ దాదాపు 2 దశాబ్దాలుగా రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కాదని కొత్త ముఖాన్ని తెరపైకి తెచ్చింది. దీంతో తదుపరి రాజస్థాన్‌లోనూ ముఖ్యమంత్రి మార్పు అనివార్యమని స్పష్టమైపోయింది. అక్కడ కూడా రెండు పర్యాయాలు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సేవలందించిన రాజకుటుంబీకురాలు వసుంధరా రాజే ఉన్నప్పటికీ..

రాజస్థాన్ నూతన ముఖ్య మంత్రిగా భజన్ లాల్ శర్మను ప్రకటించారు. బీజేఎల్పీ సమావేశం తర్వాత జైపూర్ పార్టీ ఆఫీసులో అధిష్టానం శర్మ పేరును ఖరారు చేసింది. సీఎం రేసులో వసుంధర రాజేతోపాటు తొమ్మిది మంది అగ్రనేతలు పోటీలో ఉన్నప్పటికీ అసలు పోటీలో లేని భజన్ శర్మ పేరును అధిష్టానం ఖరారు చేసింది. నమ్మకం, విధేయత వల్లే శర్మకు సీఎం పదవి దక్కినట్లు పరిశీలకులు చెబుతున్నారు.

రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌తో పాటు తెలంగాణలోనూ బీజేపీ ఏ నాయకుడిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎన్నికలకు ముందు ప్రకటించలేదు. ప్రధాని మోడీ పేరు, గత తొమ్మిదనరేళ్లుగా ఆయన అందించిన పరిపాలన చూసి ఓటేయమంటూ ప్రచారం నిర్వహించింది. డబులింజన్ సర్కారుతోనే అభివృద్ధి రెట్టించిన వేగంతో ముందుకెళ్తుంది అంటూ చెప్పుకొచ్చింది. నిజానికి ఈ మూడు రాష్ట్రాల్లోనూ సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన బలమైన నేతలున్నారు. వారినే ముఖ్యమంత్రి అభ్యర్థులుగా ఎక్కడా ప్రకటించలేదు. ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత తదుపరి జరగబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని వ్యూహాత్మకంగా కొత్తవారికి ముఖ్యమంత్రులుగా అవకాశం కల్పిస్తోంది. బీజేపీలో ఇదేమీ కొత్త కాదు. కొన్ని రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఒకట్రెండు సామాజికవర్గాల చేతిలోనే ముఖ్యమంత్రి పదవి మారుతూ వచ్చింది. ఈ విధానానికి స్వస్తి చెబుతూ అగ్ర పీఠం అందుకోలేకపోయిన ఇతర సామాజికవర్గాలకు కూడా అవకాశం కల్పిస్తూ వచ్చింది. జాట్ సామాజికవర్గం ఆధిపత్యం ప్రదర్శించే హర్యానాలో జాటేతర నేత మనోహర్ లాల్ ఖట్టర్‌ను ముఖ్యమంత్రిగా ఎంపిక చేసి ఆశ్చర్యపరిచింది. మరికొన్ని రాష్ట్రాల్లోనూ ఇదే తరహాలో కొత్త ముఖాలకు చోటు కల్పించింది.

### ఛత్తీస్‌గఢ్‌లో గిరిజనుల వాటా..

రమణ్ సింగ్ ఛత్తీస్‌గఢ్‌లో 2003 నుంచి 2018 వరకు వరుసగా మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే ఈసారి ఆదివాసీ వర్గానికి చెందిన విష్ణుదేవ్ సాయికి అగ్ర పీఠం దక్కింది. అతను రమణ్ సింగ్‌కు సన్నిహితుడు. విష్ణుకు ఆర్ఎస్ఎస్‌తో అనుబంధం ఉంది. కేంద్రంలోని వాజ్‌పేయి ప్రభుత్వంలో సహాయ మంత్రిగా పనిచేశారు. పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగానూ సేవలు అందించారు. దేశంలో గిరిజన-ఆదివాసీ జనాభా 9 శాతం ఉంటే.. ఛత్తీస్‌గఢ్‌లో వారి సంఖ్య 31 శాతం. అందుకే ఈ రాష్ట్రం గిరిజన-ఆదివాసీలకు నిలయంగా పేరొందింది. ఛత్తీస్‌గఢ్‌తో పాటు జార ండ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా, మహారాష్ట్ర, తెలంగాణ, ఈశాన్య రాష్ట్రాల్లో ఆదివాసీల జనాభా గణనీయంగా ఉంది. విష్ణుదేవ్ సాయిని ముఖ్యమంత్రిగా ఎంపిక చేయడం ద్వారా గిరిజన జనాభా ఎక్కువ సంఖ్యలో ఉన్న అన్ని రాష్ట్రాల్లోనూ ఆయా వర్గాలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. దళిత, గిరిజన వర్గాలకు భారత రాష్ట్రపతి వంటి అత్యున్నత రాజ్యాంగ పదవులే కాదు, రాజ్యాధికారంలోనూ భాగస్వాములను చేయడం బీజేపీతోనే సాధ్యం అన్న సంకేతాలు పంపించింది. తద్వారా ఛత్తీస్‌గఢ్‌లో ఆదివాసీ-ఓబీసీ-బ్రాహ్మణ అనే బలమైన సమీకరణాన్ని రూపొందించడం ద్వారా రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా ఆ సమీకరణాల ద్వారా ప్రయోజనం పొందాలని చూస్తోంది.

### మధ్యప్రదేశ్‌లో ఓబీసీల చేతికే..

మధ్యప్రదేశ్‌లో దళితులు, ఆదివాసీలు, ఓబీసీలు పెద్ద సంఖ్యలో బీజేపీకి ఓటు వేశారు. మధ్యప్రదేశ్ రాజకీయాల్లో ఓబీసీల మద్దతుతో బీజేపీ తన ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ వస్తోంది. సుదీర్ఘ కాలంగా ముఖ్యమంత్రిగా ఉన్న శివరాజ్ సింగ్ చౌహాన్ కూడా వెనుకబడిన వర్గాల నుంచే వచ్చారు. ఆయన కంటే ముందు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రులుగా పనిచేసినవారిలో బీజేపీ ముఖ్యమంత్రులు అందరూ కూడా ఓబీసీలే. ఇదే సాంప్రదాయాన్ని, సమీకరణాలను కొనసాగిస్తూ ఈసారి కూడా మోహన్ యాదవ్‌ను అనూహ్యంగా తెరపైకి తెచ్చి ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టింది. నిజానికి మధ్యప్రదేశ్‌లో బలమైన ఓబీసీ నేతల్లో శివరాజ్ సింగ్ చౌహాన్, ప్రహ్లాద్ పటేల్, కైలాష్ విజయవర్గియా, రాకేష్ సింగ్ వంటి ప్రముఖుల పేర్లు వినిపించాయి. అసెంబ్లీ ఎన్నికల్లో వీరు కూడా పోటీ చేసి ఎమ్మెల్యేలుగా ఉన్నారు. బీజేపీ ఓబీసీని ముఖ్యమంత్రిగా చేస్తే.. ఈ నలుగురిలో ఎవరి పేరునైనా ఆమోదించవచ్చని తొలుత అందరూ భావించారు. కానీ బీజేపీ సీనియర్లను పక్కనపెట్టి కొత్త ముఖానికి అవకాశం కల్పించింది. 2018లో 29 లోక్‌సభ స్థానాలకు గాను 28 ఎంపీలను బీజేపీ గెలుచుకుంది. ఈసారి మొత్తం 29 స్థానాల్లో బీజేపీ గెలుపొందాలని భావిస్తోంది.

### 5 రాష్ట్రాల్లో 83 సీట్లకు 65 బీజేపీవే..

అసెంబ్లీ ఎన్నికల రాజకీయ ప్రాముఖ్యత కేవలం మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాజకీయాలకే పరిమితం కాదు. 2024 ప్రారంభంలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు ఇవి ప్రీ-ఫైనల్స్ వంటివి. మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ కు టెన్షన్‌ను పెంచగా, బీజేపీ నైతిక స్థైర్యాన్ని పెంచాయి. 2014, 2019లో వరుసగా విజయం సాధించిన బీజేపీ, 2024 లోక్‌సభ ఎన్నికల్లో మరోసారి విజయం సాధించడం ద్వారా హ్యాట్రిక్ సాధించాలని ప్రధాని మోడీ కోరుకుంటున్నారు. ఈ క్రమంలో మూడు రాష్ట్రాల్లో విజయం బీజేపీకి రాజకీయంగా అనుకూల వాతావరణాన్ని ఏర్పర్చింది.

లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్ ప్రతిపక్ష పార్టీలతో కలిసి I.N.D.I.A పేరుతో కూటమిని ఏర్పాటు చేసింది. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఐక్యతను చాటలేకపోయింది. తద్వారా ఈ మూడు హిందీ రాష్ట్రాలలో బీజేపీ %--% కాంగ్రెస్ మధ్యనే ప్రత్యక్ష పోరు నెలకొంది. మూడు రాష్ట్రాల్లో బీజేపీ గెలుపొందగా, తెలంగాణలో కాంగ్రెస్ బీఆర్ఎస్‌ను ఓడించింది.

దేశంలో మొత్తం 545 లోక్‌సభ స్థానాలు ఉ ండగా, అందులో 83 స్థానాలు అసెంబ్లీ ఎన్నికలు జరుపుకున్న ఈ ఐదు రాష్ట్రాల్లో ఉ న్నాయి. ఈ 83 సీట్లలో 65 సీట్లు బీజేపీ ఎంపీలవే అంటే దాదాపు 78 శాతం సీట్లు బీజేపీకి దక్కాయి. కాంగ్రెస్‌కు ఆరు సీట్లు మాత్రమే ఉండగా, ఏఐఎంఐఎం ఒక సీటు, ఆర్ఎల్‌పీ ఒక సీటు, బీఆర్ఎస్ 9 సీట్లు గెలుపొందాయి. ఇంత స్కోర్ చేసిన ఈ 5 రాష్ట్రాల్లో ఈసారి గతం కంటే ఎక్కువ సీట్లు గెలుపొందాలని భావిస్తోంది. అందుకే వ్యూహాత్మకంగా సామాజిక సమీకరణాలతో అడుగులు వేస్తోంది.

## సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశ సన్నాహకాల పై సిఎస్ సమీక్ష.

**రాజధాని వార్తలు,** విజయవాడ: ఈనెల 29న మహా బలిపురంలో నిర్వహించ ప్రతి పాదించిన 31వ దక్షిణాది రాష్ట్రాల జోనల్ కౌన్సిల్ (సదరన్ జోనల్ కౌన్సిల్) సమావేశ సన్నాహక అంశాలపై మంగళవారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా సిఎస్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ గత సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో చర్చించిన అంశాలు తీసుకున్న చర్యలు,ఇంకా పరిష్కారం కావాల్సిన అంశాలపై ఆయన అధికారులతో సమీక్షించారు.

ముఖ్యంగా విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక నడవా(VCIC), రాష్ట్ర రాజధాని ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు, ఆయుష్మాన్ భారత్, తెలంగాణా నుండి రాష్టానికి రావాల్సిన విద్యుత్ బకాయిలు,పౌర సరఫరాల సంస్థకు రావాల్సిన నిధులు, రాష్టానికి కేంద్రం నుండి రావాల్సిన వివిధ టాక్సీ రాయితీలు,అదే విధంగా పరిశ్రమలకు రావాల్సిన రాయితీలు,ఢిల్లీ లోని ఎపి భవన్ విభజనకు సంబంధించిన అంశాలతో పాటు రాష్ట్ర విభజన తదుపరి రాష్టానికి సంబంధించి పలు అంశాలపై సిఎస్ జవహర్ రెడ్డి అధికారులతో చర్చించారు.

ఈసమావేశంలో ఎస్ఆర్సి ముఖ్య కార్యదర్శి ఎల్.ప్రేమ చంద్రారెడ్డి,ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్. రావత్,విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్, కమీషనర్ కో ఆపరేషన్ బాబు ఏ,టిఆర్అండ్బి కార్యదర్శి ప్రద్యుమ్న,సర్వీస్ శాఖ కార్యదర్శి పి.భాస్కర్,ఎస్ఐబి డైరెక్టర్ రవి ప్రకాష్,స్పెషల్ సెక్రటరీ హౌసింగ్ దివాన్ మైదీన్,జెడి అండ్ పిఆర్ పి.కిరణ్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.అదే విధంగా వర్చువల్ గా ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన యం.టి. కృష్ణబాబు,స్త్రీ శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి,పరిశ్రమల శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్, న్యాయశాఖ కార్యదర్శి సత్య ప్రభాకర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# అన్నిరకాలుగా ఆదుకుంటుందన్న భరోసా - ముఖ్యమంత్రి వైఎస్ జగన్



**● ఇటీవల తుపాను కారణంగా దెబ్బతిన పంటలపై, రంగుమారిన వరి ధాన్యం కొనుగోలుపై సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ సమీక్ష**

**రాజధాని వార్తలు, అమరావతి:** తుపాను బాధిత ప్రాంతాల్లో రైతులను ఆదుకుంటున్న చర్యలపై ఈ సమావేశంలో చర్చకు వచ్చింది. రైతులెవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అన్నిరకాలుగా ఆదుకుంటుందన్న భరోసా వారిలో కల్పించాలన సీఎం ఎమ్మెల్యేలను ఆదేశించారు. రంగు మారిన, తడిసిన ధాన్యాన్ని పౌరసరఫరాల సంస్థ కొనుగోలు చేస్తోందని స్పష్టంచేశారు. ప్రతి గింజను కూడా కొనుగోలు చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని, ఇదే విషయాన్ని రైతు సోదరులందరికీ తెలియజేసి, వారిలో భరోసాను నింపాలన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో లిబరల్‌గా ఉండాలని అధికారులను సీఎం ఆదేశించారు. కొన్ని నిబంధనలు సడలించి అయినా రైతులకు న్యాయం చేయాలన్నారు. రైతుల వద్దనున్న ధాన్యాన్ని కొనుగోలుచేసి మిల్లులకు పంపే బాధ్యతను పౌరసరఫరాల శాఖ అధికారులు తీసుకుంటారని, ఆర్బీకేల వారీగా ఈ కొనుగోళ్లు జరుగుతాయని కూడా సీఎం చెప్పారు. ఇదే సమయంలో సంబంధిత అధికారులకు దీనికి సంబంధించి ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేశారు. అంతేకాక సకాలంలోనే వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేందుకు ఇప్పటికే అన్నిరకాల చర్యలు ప్రభుత్వం తీసుకుంటోందని కూడా సీఎం వివరించారు. అలాగే పంటనష్టపోయినవారికి వైయస్సార్ ఉచిత బీమాకింద వారికి పరిహారం అందించడానికి అనుసరించాల్సిన ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టి నష్టపోయిన ప్రతిరైతునూ ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు.

రాష్ట్రవ్యాప్తంగా ఎన్యూమరేషన్ ప్రక్రియ ప్రారంభించారా అని అధికారులను ఆరా తీసిన సీఎం, ఈ నెల 11 నుంచి 18 వరకు ఎన్యూమరేషన్ జరుగుతోందని, 19 నుంచి 22 వరకు సోషల్ ఆడిట్ కోసం ఆర్బీకేలలో లిస్ట్‌లు అందుబాటులో ఉంచుతున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెప్పారు. ఆ తర్వాత సవరణలు, అభ్యంతరాల స్వీకరణ అనంతరం నెలాఖరుకు జిల్లా కలెక్టర్లు తుది జాబితాలు ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. సంక్రాంతి సమయానికి ఇన్‌పుట్ సబ్సిడీ రైతులకు అందాలని, అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సమావేశంలో సీఎం అధికారులకు సూచించారు.

హాజరైన మంత్రి జోగి రమేష్, ఉమ్మడి కృష్ణా జిల్లా ఎమ్మెల్యేలు కొడాలి నాని, పేర్ని నాని, వల్లభనేని వంశీ, సామినేని ఉదయభాను, సింహాద్రి రమేష్, వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ సి.హరికిరణ్, పౌరసరఫరాల శాఖ ఎండీ వీరపాండ్యన్, పౌరసరఫరాల శాఖ కమిషనర్ అరుణ్‌కుమార్, సీఎంవో అధికారులు






# ప్రపంచ వేదికపై మన బాలిక గళం




**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** ఐక్యరాజ్యసమితి వాతావరణ శిఖరాగ్ర సభ COP 28ను దుబాయ్ లో నిర్వహించారు. ఆ సభలో 'శిలాజ ఇంధనాల వినియోగాన్ని ఆపండి, భూగోళాన్ని .. మా భవిష్య త్ ను కాపాడండి' అనే నినాదాన్ని స్టేజ్ పైకి తీసుకు వెళ్లిన చిన్నారి అందరి దష్టిని ఆకర్షించింది. ఆమె మరెవరోకాదు.. భారత్ కు చెందిన వాతావరణ కార్యకర్త 12 ఏళ్ల లిసిప్రియ కంగుజం.

శిలాజ ఇంధనాలైన బొగ్గు, చమురు, గ్యాస్ వల్లే భూగోళం కాలుష్య సంక్షోభానికి గురవుతుందన్నారు. ఇప్పటికే వాతావరణ కాలుష్యానికి బాధితులుగా మారామని, మా ముందు తరాలు కూడా బాధితులుగా మారకూడదన్నదే తన ధ్యేయమన్నారు.

కోట్ల డాలర్లు యుద్దాలకు ఖర్చు చేయకుండా విద్య, వైద్య సదుపాయాలు కల్పించి ఆకలి నుంచి పేదలను విముక్తి చేయాలని సూచించారు. ఈ భూగోళంపై మౌలిక సదుపాయాలైన పీల్చేందుకు మంచి గాలి, నీరు, ఉండే విధంగా చూడాలన్నారు. భూతాపం తగ్గించేందుకు ప్రపంచ దేశాల ప్రభుత్వాలన్నీ కలసి పనిచేయాలని ఆమె కోరారు.

లిసి ప్రియ కంగుజం 2011 అక్టోబరు 2న పుట్టారు. 2019లో ఆమెకు ప్రపంచ బాలల శాంతి బహుమతి, 2020లో బాల మేధావి అవార్డు వరించాయి.

## రాయచోటి డి. ఎస్. పి కార్యాలయం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను ప్రారంభించిన రాష్ట్ర డి.జి.పి. కే.వి. రాజేంద్రనాథ్ రెడ్డి

రాయచోటి: అన్నమయ్య జిల్లా కేంద్రంలోని రాయచోటి టౌన్, గతం లో పులివెందుల సబ్-డివిజన్ లో వుండేది. ఉమ్మడి కడప జిల్లాలో రాయచోటి పెద్ద మున్సిపాలిటి, ప్రతి రోజు సమీప పరిసరా పల్లెల్ల నుండి వందల సంఖ్యలో ప్రజలు నిత్య అవసరాలు, వ్యాపారం తోపాటు ఇతర అవసరాల కోసం రాయచోటి టౌన్ కు రాకపోకలు సాగిస్తుంటారు.

అదే విధంగా ఇక్కడ శాంతి భద్రతల పరిరక్షణ, రోజు రోజు కు పెరుగుతున్న ట్రాఫిక్ క్రమబద్దీకరణలో భాగంగా రాయచోటిని ప్రత్యేక సబ్- డివిజన్ గా ఏర్పాటు చేయాలి అనే ఆలోచనతో రాయచోటి, లక్కిరెడ్డిపల్లి, రామాపురం, గాలివీడు, చిన్నమండం , సుండుపల్లి, సంబెపల్లి, వీరబల్లి మండలాలను కలుపుతూ 2020లో రాయచోటి పోలీస్ సబ్-డివిజన్ ను ఏర్పాటు చేయడం జరిగింది.

24.12.2019లో జగన్ మోహన్ రెడ్డి రాయచోటి టౌన్ పర్యటన లో భాగంగా రాయచోటి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుక అవసరమైన స్థలన్ని సేకరించి అన్నీ వసతులతో కూడిన రాయచోటి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నిర్మాణానికి 02 కోట్ల రూపాయలు , SDPO కార్యాలయం నిర్మాణానికి 1 .5 కోట్ల రూపాయల నిధులను కేటాయించి, భూమి పూజ చేయడమైనది.

రాయచోటి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ప్రత్యేకతలు

1.05 సెంట్లలో 5082 చదరపు అడుగుల విస్తీర్ణంలో 02 కోట్ల రూపాయలతో భవనాన్ని నిర్మించడం జరిగింది. ఈ భవనంలో సిబ్బంది కోసం అన్ని సౌకర్యాలతో విశ్రాంతి గది, రోడ్డ్ సేఫ్టీ కౌన్సిలింగ్ సెంటర్, సుమారు 600 పైగా బైక్ లు, సుమారు 50కి పైగా కార్ల పార్కింగ్ చేసే విధంగా ఏర్పాట్లను చేయడం జరిగింది.

రాయచోటి SDPOకార్యాలయ భవనం ప్రత్యేకతలు:

ఈ నూతన భవనంలో డిఎస్పీ కార్యలయం 1.14 సెంట్లలో 3648 చదరపు అడుగుల విస్తీర్ణంలో రెండు అంతస్తుల్లో నిర్మించడం జరిగింది. గ్రౌండ్ ఫ్లోర్ 1824 చదరపు అడుగుల విస్తీర్ణంలో SDPO కార్యాలయం తో పాటు అత్యంత ఆధునిక సదుపాయాలతో మహిళల కోసం ప్రత్యేకంగా ఉమెన్ కౌన్సిలింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. మొదటి అంతస్తు 1824 చదరపు అడుగుల విస్తీర్ణంలో డిఎస్పీ నివాసంను నిర్మించడం జరిగింది.

ఉమ్మడి చిత్తూరు జిల్లా, పిలేర్ నియోజకవర్గంలోని పీలేరు, కలకడ, K.V. పల్లి, గుర్రంకొండ, వాయల్పాడు, కలికిరి ఆరు మండలాలను అన్నమయ్య జిల్లా, రాయచోటి సబ్ -డివిజన్ పరిధిలోకి తీసుకురావడం జరిగింది. ప్రస్తుతం రాయచోటి సబ్ డివిజన్ లో నాలుగు సర్కల్ ఇన్స్పెక్టర్ స్థాయి పోలీస్ స్టేషన్లు, రెండు సబ్-ఇన్స్పెక్టర్ స్థాయి అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్లు, పన్నెండు సాధారణ పోలీస్ స్టేషన్ ల తో అన్నమయ్య జిల్లా లోనే పెద్ద సబ్-డివిజన్ గా ఉంది. ఇప్పటి వరకు రాయచోటి UPS పైనా తాత్కాలికంగా మొదటి అంతస్తులో విధులు నిర్వర్తించడమైనది. ఇప్పటి నుండి సొంత భవనం నందు తన కార్యకలాపాలు నిర్వహించడం జరుగుతుంది.

ఈ సందర్భంగా జరిగిన ప్రెస్ మీట్ లో DGP గారు మాట్లాడుతూ.. రాయచోటి Sub-Division లో వున్నా 14 పోలీస్ స్టేషన్లో, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ చాల ముఖ్యమైనది. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి గారు, శ్రీ సెంథిల్ కుమార్, డి.ఐ.జి గారు, మరియు శ్రీ ఎస్పీ గారు కృష్ణారావు గారు చక్కటి బిల్డింగ్ ను కార్పొరేషన్ వారితో సహకారం చక్కని బిల్డింగ్ ను , SDPO Office-cum-residence ను కట్టడం జరిగింది. ఆగష్టు, 21 న construction start అయ్యింది, 1 సంవత్సరంలో భవనం నిర్మాణం పూర్తీ చేయడం జరిగినది. ఈ మధ్యలో covid వచ్చిన నిర్మాణం ఆపకుండా నిర్మాణం చేయడం జరిగింది. ఈ రోజు నుండి SDPO Office తన కార్యకలాపాలను నూతన భవనం నుండి ప్రారంబించడం జరుగుతుంది. రాయచోటి టౌన్ లో కొంత lanes n+Ž bylanes narrow గా వుండి ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. అందువలన ట్రాఫిక్ రెగ్యులేషన్ కొరకు సుమారు 1.5 ఎకరాల విస్తీర్ణం లో అధునాతన సౌకర్యాలతో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవనాన్ని నిర్మించడం జరిగినది. కొత్త ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి తో అప్ గ్రేడ్ చేసి 30 మంది సిబ్బంది గా వున్న సంఖ్య ను పెంచి 42 మంది సిబ్బంది తో పటిష్టం చేయడం జరిగినది. త్వరలో యస్.ఐ లకు ప్రొమోషన్ లు ఇచ్చి 100 అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్ ల లో సి.ఐ లుకా నియమించడం జరుగుతుంది. దానికి సంబంధించిన కార్యాచరణ మొదలయినది. త్వరలో యస్.ఐ నియామక తుది ఫలితాలు విడుదల చేయడం జరుగుతుంది, ఇన్ని రోజులు కోర్ట్ లో ఉన్నందున విడుదల జాప్యం జరిగినది.

# మోడీని - రాహుల్





**రాజధాని వార్తలు, డెస్క్:** రాహుల్ గాంధీ నాయకత్వ పాత్ర పోషించినప్పుడల్లా కాంగ్రెస్ పార్టీ తక్కువ విజయాలు, ఎక్కువ అపజయాలు చూసింది. మరో ఆరు నెలల్లో 2024 లోక్‌సభ ఎన్నికలు రానున్నాయి. మరి రాహుల్ గాంధీ, మోడీని ఛాలెంజ్ చేయగలుగుతారా?

దీనిపై కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు. రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యుడు. తన పాత్ర ఏమిటనేది రాహులే నిర్ణయించుకోవాలన్నారు.

" 2024లో ఇండియా కూటమికి తానే ముఖచిత్రంగా ఉండాలా, లేక ప్రచారానికి పరిమితమవ్వాలా అనేది ఆయనే నిర్ణయించుకోవాలి. ఆయనేం చేరుకోవడానికి ప్రయత్నిస్తున్నావనేది చాలా ముఖ్యం. అదేమిటో కూడా మనకు చెప్పాలి. 2019లో రాహుల్ గాంధీ ప్రధాని అభ్యర్థా, కాదా అనే విషయంలో బోలెడంత గందరగోళం నడుస్తోందని' కార్యకర్తు చెబుతున్నారు.

తరువాత ఏం చేయాలనే విషయంపై కాంగ్రెస్ సమీక్షించుకోవాలి. క్షేత్రస్థాయిలో పరిస్థితులు మోడీ తనకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. రాహుల్ మరింత చురుకుగా ఉండాలి అని పార్టీ కోరుకుంటోంది.

"ఈ రోజు గురించి మాట్లాడుకుంటే ప్రధాని మోడీకి రాహుల్ గాంధీ సమవుజ్జీ కారు. ఆయన నరేంద్ర మోడీని ఎదుర్కోవడం చాలా కష్టం. రేపు ఆయన నరేంద్ర మోదీకి పోటీ అవుతారో లేదో ఇప్పుడు చెప్పలేం. అలాగని నాలుగు రాష్ట్రాలలో కాంగ్రెస్ ఓటమిని రాహుల్ ఓటమిగా చెప్పలేం. తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు కేసీఆర్ అహంకారం వల్ల వచ్చింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని నడిపిస్తున్న తీరు బావుంది. ప్రజలు మార్పు కోరుకోగానే వెంటనే కాంగ్రెస్‌ను ఎన్నుకున్నారు" అని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

భారత్ జోడో యాత్ర రాహుల్ గాంధీ ఇమేజ్‌ను మార్చివేసిందని విశ్లేషకులు నమ్ముతున్నారు. ఆయనను ఓ కష్టపడే, సీరియస్ రాజకీయ నాయకుడిగా ఈ యాత్ర మార్చివేసింది అని వారు చెప్పారు. ఆయన మోడీ ప్రభుత్వాన్ని అదానీ వ్యవహారం నుంచి చైనా వ్యవహారం దాకా ఇరకాటంలో పెట్టగలుగుతున్నారు.

ఈ మధ్యలో కాంగ్రెస్ పార్టీ హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకల్లో గెలిచింది. ఇండియా కూటమి ఏర్పాటైంది. ఈ కూటమి సమావేశంలో ప్రతిపక్ష నేతలు కూడా రాహుల్ గాంధీని సీరియస్‌గా తీసుకున్నట్టు కనిపించింది.

దీన్నిబట్టి చూస్తే రాహుల్ గాంధీ స్థాయి క్రమంగా పెరుగుతోంది. కానీ హిందీ బెల్ట్‌లోని అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా దెబ్బతింది. ఇది రాహుల్ గాంధీ స్థాయికి పెద్ద దెబ్బ. ఇప్పుడు వారి ప్రణాళికను సరికొత్తగా రచించుకోవాల్సిన అవసరం ఉంది అని రాజకీయ అనుభవజ్నులు చెబుతున్నారు.

## భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలి

మంగళగిరి: నగరంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 22,23, తేదీల్లో నిర్వహించనున్న ముక్కోటి వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు లు అధికారులకు సూచించారు. మంగళవారం దిగువ సన్నిధి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన ఆవరణలో ముక్కోటి ఏకాదశి వాల్ పోస్టర్లు, ఆహ్వాన పత్రికలను వారు ఆవిష్కరించి అనంతరం ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు లు మాట్లాడుతూ... ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఈనెల 23వ తేదీన స్వామి వారి ఉత్తర ద్వార దర్శనం, శంకు తీర్థానికి రాష్ట్ర వ్యాప్తంగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం ఎగువ, దిగువ సన్నిధిల్లో ఎంపిక చేసిన ప్రాంతాల్లో తాత్కాలిక క్లాక్ రూమ్ లతో పాటు యూపీహెచ్ వైద్యులతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు అవసరమైన మేరకు తాత్కాలిక టాయిలెట్లను ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ సరఫరా లో ఎటువంటి అవాంతరాలు కలుగకుండా చూడాలన్నారు. స్వామి వారి దర్శనం కోసం తరలివచ్చే భక్తులకు చాలినన్ని క్యూలైన్లతో పాటు దివ్యాంగులకు, సీనియర్ సిటిజన్స్ కు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు.

## రైళ్లును పునరుద్దరించాలని కేంద్ర ఆర్థికమంత్రికి విజ్ఞప్తి

కొవ్వూరు: కరోనా సమయంలో లాక్ డౌన్ దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల్లో భాగంగా కొవ్వూరు రైల్వేస్టేషన్‌లో రద్దు చేసిన రైళ్లను పునరుద్దరించాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత కోరారు.

శనివారం ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ఉన్న నిర్మలా సీతారామన్ ను విజయవాడలో కలిసి ఈ

మేరకు ఆయా రైళ్ల వివరాలను ప్రత్యేక లేఖ ద్వారా ఆమె దృష్టికి తీసుకెళ్లారు.

కొవ్వూరు రైల్వేస్టేషన్ లో రెగ్యులర్‌గా నిలుపుదల చేయవలసిన రైళ్లను నిలుపుదల చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. హైదరాబాద్, మద్రాసు, బెంగుళూరు, తిరుపతి వెళ్లే ప్రయాణికులు రైళ్లు నిలుపుదల చేయకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని, వ్యయ ప్రయాసలకు గురై రాజమహేంద్రవరం వెళ్లి రైళ్లు ఎక్కవలసి వస్తుందన్నారు. ప్రజలశేయస్సు దృష్ట్యా కొవ్వూరు స్టేషన్‌లో కొవిడ్ కారణంగా రద్దుచేసిన రైళ్లను పునరుద్ధరించాలని కోరారు.

సదరు విజ్ఞప్తిని కేంద్ర రైల్వే శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి కొవ్వూరు నియోజకవర్గ ప్రజల ఇబ్బందులను తొలగించాలని నిర్మలా సీతారామన్ ను హెూంమంత్రి తానేటి వనిత కోరారు. కొవ్వూరు రైల్వేస్టేషన్ కొవ్వూరు, పోలవరం, గోపాలపురం మొత్తం మూడు నియోజకవర్గాల్లోని ప్రజలకు అందుబాటులో ఉంటుందని వివరించారు. కరోనా లాక్ డౌన్ అనంతరం 4 రైళ్లను మాత్రమే పునరుద్దరించారని.. మరో 9 రైళ్లను పునరుద్దరించాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. కొవ్వూరులో పునరుద్దరించాల్సిన రైళ్ల జాబితాను అందజేశారు.

పునరుద్దరించాల్సిన రైళ్లలో విజయవాడ వైపు, విశాఖపట్నం వైపు తిరిగే రైళ్లున్నాయి. తిరుమల ఎక్స్ ప్రెస్ (17488, 17487), సర్కార్ ఎక్స్ ప్రెస్ (17644, 17643), బొకారో ఎక్స్ ప్రెస్ (13351, 13352), కాకినాడ-తిరుపతి ఎక్స్ ప్రెస్ (17250, 17249), సింహాద్రి ఎక్స్ ప్రెస్ (17240, 17239), తిరుపతి-పూరి ఎక్స్ ప్రెస్ (17479, 17480), మచిలీపట్నం-విశాఖపట్నం ఎక్స్ ప్రెస్ (17220, 17219), రాయగడ-గుంటూరు ఎక్స్ ప్రెస్ (17244, 17243), బిలాస్ పూర్ ఎక్స్ ప్రెస్ (17482, 17481) రైళ్లకు కొవ్వూరు రైల్వేస్టేషన్ లో ఆగేవిధంగా పునరుద్దరించాలని హెూంమంత్రి అందజేసిన లేఖలో పేర్కొన్నారు.

హెూంమంత్రి విజ్ఞప్తి పై కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు. కొవ్వూరు రైల్వే స్టేషన్లో రైళ్లు నిలుపుదల పునరుద్ధరణకు తన వంతు కృషి చేస్తానని కేంద్రమంత్రి హామీ ఇచ్చారు.

## 10 క్వింటాళ్ల బియ్యం పట్టివేత

- ఆటోలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్న సంఘటన
- మంగళగిరి -తాడేపల్లి కార్పోరేషన్ పరిధి పెదవడ్లపూడి లో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

మంగళగిరి-తాడేపల్లి కార్పోరేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో లబ్ధిదారుల వద్ద నుంచి కిలో రూ. 10/-చొప్పున కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని పెదవడ్లపూడి మీదుగా రేపల్లె చేపల చెరువులకు అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో పక్కా సమాచారం అందుకున్న మంగళగిరి రూరల్ ఎస్ఐ క్రాంతి కిరణ్ తన సిబ్బందితో అక్రమంగా ఆటోలో తరలిస్తున్న 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసారు. రేషన్ బియ్యం లోడు ఆటోను రూరల్ స్టేషన్ కు తరలించి డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తీవ్ర అవస్థలు పడుతున్న ద్వీ చక్ర వాహనా దారులు

- జాతీయ రహదారులపై (హైవే లపై) దుమ్ము దూళితో తీవ్ర అవస్థలు పడుతున్న ద్వీ చక్ర వాహనా దారులు
- సరైన మెయింటినన్స్ లేకపోవటంతో ఈ ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్న వాహనఛోదకులు రోడ్డు టాక్స్ రూపంలో వసుళ్ళలో ముందుండే రోడ్డు రవాణా శాఖ అధికారుల కళ్ళకు ఇవి కనిపించటం లేదా ?
- కళ్ళల్లో దుమ్ము పడిన సమయంలో ఏదైనా జరిగితే ఆ వాహన దారుల కుటుంబ సభ్యుల బాగోగులు ఈ పనిచేయని అధికారులు, టోల్ ఫీ వసూళ్ళ రాజాలు చూస్తారా అంటు ప్రశ్నిస్తున్నారు
- పద్దతి మార్చుకోక పోతే ఇలాగే ఉండి ఏదైనా ప్రమాదం జరిగితే సదరు శాఖ లపై, టోల్ టీ వసూలు చేసే వారిపై ప్రత్యక్ష ఆందోళనతో పాటు హైకోర్టు ను ఆశ్రయింస్తామంటు హెచ్చరిస్తున్న తాడేపల్లి, మంగళగిరి ద్వీ చక్ర వాహనదారులు పోలీస్ శాఖ అధికారులు కూడా సదరు భాద్యులపై ఉక్కుపాదం మోపాలని ప్రార్థిస్తున్నారు. లేని పక్షంలో వారిని కూడా భాద్యులను చేసేందుకు ఉమ్మడి కార్యాచరణ చేస్తామంటున్నారు

# ఆపన్న హస్తం ...

- **ఆర్థిక సాయం కొరకు ముఖ్యమంత్రి ఆపన్న హస్తం కోరిన వెంటనే మానవత్వంతో స్పందించి ఆర్థిక సాయం అందించాలని కలెక్టర్ ను ఆదేశించిన ముఖ్యమంత్రి**
- ఇరువురికి లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించిన జిల్లా యంత్రాంగం

వాకాడు : మిచౌంగ్ తుఫాన్ వల్ల పంటలు నష్ట పోయిన బాధితులతో ముఖాముఖి కార్యక్రమంలో శుక్రవారం తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డి పాలెం పర్యటనలో ముఖ్యమంత్రిని ఆర్థిక సాయం కోరిన ఇరువురు మహిళలకు వెంటనే మానవత్వంతో స్పందించిన ముఖ్యమంత్రి ఆర్థిక సాయం అందించాలని తిరుపతి జిల్లా కలెక్టర్ ను ఆదేశించగా ఇరువురికి లక్ష చొప్పున జిల్లా యంత్రాంగం తరపున ఆర్థిక సాయం అందించిన తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ డి కే బాలాజీ. ఆర్థిక సాయం అందిన వారిలో

1) పి.రమణమ్మ 51సం. లు, %ఎ/శీ% లేట్ గోపాలయ్య కుటుంబ యజమాని మరణించడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి సరిలేదని ఆదుకోవాలని ముఖ్యమంత్రిని కోరగా సత్వరమే స్పందించిన సిఎం గారు తిరుపతి జిల్లా కలెక్టర్ కే వెంకట రమణారెడ్డిని ఆర్థిక సాయాన్ని అందచేయాలని ఆదేశించారు.

2. ఐ. కవిత D/o లేట్ భాస్కర్ కుటుంబ యజమాని మరణించడంతో కుటుంబం ఆర్థిక పరిస్థితి సరిలేదని ఆదుకోవాలని గౌ.ముఖ్యమంత్రి కి విన్నవించగా సిఎం గారు తక్షణ సహాయం అందించాలని జిల్లా కలెక్టర్ ని ఆదేశించిన నేపథ్యంలో వారి సూచనల మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ డికే బాలాజి సదరు ఇరువురు మహిళలకు లక్ష రూపాయల వంతున చెక్కులను అందచేశారు.

ఎంటీఎంసీ కార్పొరేషన్ లో జనన-మరణ ధృవీకరణ పత్రాల కోసం ముప్ప తిప్పలు.

- కొర్రీలతో కాలయాపన

-దరఖాస్తులో తప్పులు ఉన్నాయని.... సైట్ పని చేయడంలేదని తరచూ సమాధానం చెప్పి దరఖాస్తు దారులను కాళ్లరిగేలా తిప్పుకుంటున్న సిబ్బంది.

2bhk Apartments at just INR 35lakhs in Mangalagiri area. Call 9440662699



S RICE
TRADERS
Vijayawada
9849741984

# RAJADHNI CLASSFIED Ad. Call
## 9440662699, www.rajadhanivartalu.com

- విట్ యూనివర్సిటీ, ఏపీ
ఐనవోలు
0863-2370444

- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ , మంగళగిరి 08645-230101

- ఎయిమ్స్ హాస్పిటల్
మంగళగిరి
94930657

- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
నీరుకొండ
0863-2429299

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ,
గుంటూరు
0863-2119726

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ
స్పెషాలిటీ హాస్పటల్
డా.యంఎ. రెహమాన్
విజయవాడ
0866-2475087

- చింతలూరు ఆయుర్వేదం
డాక్టర్ డి.విశ్వనాథ్
9032990138

- డా. రహీమ్ బాషా
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
మందడం
87902 27564

- శాస్త్రి బామ్ ఆయుర్
మంగళగిరి
7999959999

- రవికాంత్
ఐటీ కన్సల్టింగ్
9908188454

- వీడియో షూటింగ్
హరీష్
9666643567

- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్
నవీన్
6305479394

- గాలిసా రియల్ ఎస్టేట్
అమరావతి
7288851163

- మధు గ్రాఫిక్స్ డిజైనర్
హైదరాబాద్
6303728907

- ఈకామర్స్ కన్సల్టింగ్
నవీన్
9008640610

- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్
అసోసియేషన్
9394139239
8143444459

- ఎఫ్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
మంగళగిరి
0866-2466675

- ఐవిస్ ఇ-సర్వీలియన్సు
కంపెనీ
మంగళగిరి
040-40038590

- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్
తాడేపల్లి
8004252422

- చైతన్య జి.జి బ్యాంక్
రాయపూడి
గుంటూరు జిల్లా
08645-244266

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల
పరస్పర సహాయ సహకార
గృహనిర్మాణ సంఘం
0866-2452129

- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్
తాడేపల్లి
0863-2340678

- యూ యస్ ఎ
స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్
001-2489965595

- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
మంగళగిరి
9959308664

- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్
మంగళగిరి
08645-234002

- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు
మంగళగిరి
789998999

- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి
దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి
సంఘం లిమిటెడ్
08645-275239

- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్
మంగళగిరి
994860855

- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్
7793903754
digitalexponents.in

- నాని స్వీట్స్
మంగళగిరి
8374220220
9989229799

- అయ్యూబ్ బిర్యానీ హౌస్
ఇబ్రహీంపట్నం
9502727306

- ఇమ్మానుయేల్ చర్చ్
ఐనవోలు
9866777439

- రామయ్య చారిటబుల్ ట్రస్ట్
ప్రెసిడెంట్ చి.రమేష్
మంగళగిరి
0863-999999

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
ఫోన్: 9100669324

- జానీ మ్యారేజ్ లింక్స్
విజయవాడ
985394613

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
0891-2763332

- జ్ఞానానందం
ఐనవోలు చర్చ్
8790878542

- Centuriaon University
Rollavaka , AP
9840015963

- NOVOTEL
VIJAYAWADA
0866-6688999

- Crystal Constructions
GAted Community, NRI Hospital Road, Srinivasam Apartment,
Mangalagiri
9440662699

- అరవింద స్కూల్
వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్
మంగళగిరి
08645-246878

- SPRITS Colleges
Kadapa
9848664650

- Sri Venkateswara panbrokers
Guntur
0863-2228628

- Bismilla Biryani Point
Tadepalli
6300096288

- VIVA School
Nambur
0866 668 8999

- K. Satyanarayana Murthy
Advocate
High Court of AP
9849332679

- Adarsha Educational Society
Visakhapatnam
0891-287 4605

- Sri Sivanath Ayurvedic Clinic
Vijayawada
09440 162256

- Khaleel Bhai Family Restaurent
Guntur
855087555

- Hotel Ilapuram
Vijayawada
0866-2575251

- IVY Overseas
Vijayawada
73375 55680

- AICA Events
9133133688

- Lemontree Premier
Vijayawada
0866-6919999

- Manipal Hospitals
Vijayawada
0866-2469700

- Christian Rights Protection Service of India
Vijayawada
79897 88645

- REDEFINE HR
CHENNAI
9440 63553

- Eurekha Child
An AID India Initiative
Chennai
89398 20480

- Rushad Opticals
Mangalagiri
99667 87654

- Madeena Trading Company
Vijayawada
9000628426

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan